సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,30 డిశంబర్ 2023




# సీఎం జగన్‌ది నమ్మకద్రోహం

## - పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను నమ్మకద్రోహం చేశారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చింది గోరంత దోచుకుంది కొండంత అని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. జగన్ పాదయాత్ర, ఎన్నికల మేనిఫెస్టోలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో 85శాతం పైగా అమలకు నోచుకోలేదు అన్నారు. జగన్ ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేసామని చెప్పడం పచ్చి అబద్ధమేనన్నారు. ఈ ప్రభుత్వం బీసీ, మత్స్యకార, ఎస్సీ, చేనేత, చిరు వ్యాపారులు, కాపు, ఆర్యవైశ్య, మైనారిటీ, క్షత్రియ, క్రిస్టియన్ మైనారిటీ ఇలా అన్ని వర్గాల తో పాటు రైతాంగం, ఉద్యోగులను దగా మోసం చేసిందని ఎమ్మెల్యే రామానాయుడు వివరించారు.








# సీఎం జగన్‌కు ఘన స్వాగతం

**భీమవరం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమవరం పర్యటనలో భాగంగా జగనన్న విద్యాదీవెనకార్యక్రమంలో పాల్గొనేందుకు" లూథరన్ హైస్కూల్" ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కుశుక్రవారంఉదయం10.40 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. స్వాగతంపలికినవారిలోఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి.కొట్టు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్‌కొయ్యె మోషేన్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు . నాగార్జున,పౌరసరఫరాలు,వినియోగదారుల వ్యవహారాలమంత్రిడా.కారుమూరివెంకట నాగేశ్వరరావు, హెూం వ్యవహారాలు, జైలు, అగ్నిమాపక సేవలు, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి డా.తానేటి వనిత , జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, శాసన సభ్యులు నరసాపురం ముదునూరి నాగరాజా వరప్రసాదరాజు, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, ఘంటా శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఏలూరు ఎంపీకోటగిరి శ్రీధర్, ఎంపి, వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్‌రెడ్డి,శాసన మండలి సభ్యులుతలశిలరఘురాం,కవురు శ్రీనివాస్ వంకారవీంద్రనాథ్, శాసనసభ్యులు ఆచంట చెరుకువాడ శ్రీరంగనాథరాజు,ఉంగుటూరు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు),దెందులూరు కోటారు అబ్బయ్య చౌదరి, గోపాలపురం తలారి వెంకట్రావు ,ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్,ఏపి క్రిస్టెన్ మైనారిటీ కార్పొరేషన్‌ఛైర్మన్‌మేడిది జాన్సన్,నరసాపురం మునిసిపల్ చైర్ పర్సన్ .బర్రె శ్రీవెంకటరమణ , మున్సిపల్ చైర్ పర్సన్,ఆకివీడుజె.హైమావతి,చైర్మన్,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పీవీఎల్ నరసింహరాజు, జిల్లా సహకార మార్కెటింగ్ చైర్మన్ (డీసీఎంఎస్) వేంద్ర వెంకట స్వామి, ఎంపీపీ, భీమవరం పెరిచేర్ల నరసింహరాజు,జెడ్పీటిసికాంద్రేగులు నరసింహారావు, వివిధ కార్పొరేషన్ల,సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,సభ్యులు,ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు,నియోజకవర్గఇంచార్జిలు, అధికారులు తదితరులు ఉన్నారు.అనంతరం సభాస్థలికి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

# సిఎం జగన్ హామీ గంటలో పరిష్కారం

**తొమ్మిది మంది అర్జిదారులకు 9లక్షల రూపాయల చెక్కుల పంపిణీ**
**కలెక్టర్ చేతుల మీదుగా చెక్కు అందుచేత**





నూతుల మార్తమ్మ, వైఫ్ ఆఫ్ ఏసు,పూళ్ళ, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా.. వైద్య ఖర్చుల నిమిత్తం



**భీమవరం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం భీమవరం పరిరక్షణ సందర్భంగా పలువురులతో సమస్యలను వినడంతో పాటు తక్షణం వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సదరు 9 మంది అర్జి దారులకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగాస్థానికఆర్డిఓ కార్యాలయంలో జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి వివరాలు తెలియచేస్తూ,ప్రజాసమస్యలను అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం తరపునఅన్నివిధాల అండగా ఉంటామని హామీఇవ్వడంజరిగిందన్నారు. ఆమేరకు సిఎంను కలిసిన 9మందికిఒక్కొక్కరికి లక్ష చొప్పున రూ.9 లక్షలను అందచెయ్యడం జరిగిందన్నారు.

**చెక్కులు అందుకున్న వారి వివరాలు..**

కడలి నాగలక్ష్మి,తండ్రి కడలి సత్యనారాయణ, ఎల్‌బి చర్లగ్రామం,నరసాపురంమండలం, పశ్చిమగోదావరి జిల్లా, భూ పరిష్కారంలో పరిహారం అందజేశారు. ఎల్లమల్లి అన్నపూర్ణ,29వవార్డు,నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.. భర్త చనిపోయారు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

చిల్లి సుమతి,బోడ్డి పట్ల గ్రామం, ఎలమంచిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా,బాబుకు కిడ్నీ ఇన్ఫెక్షన్ ఆర్థిక సహాయం.కంతేటిదుర్గ భవాని,వైఫ్ ఆఫ్‌నాగవెంకటరవితేజ,శ్రీరామవరం, దెందులూరు మండలం,ఏలూరుజిల్లా.వైద్యసహాయం నిమిత్తం. తేతలి గీత, వైఫ్‌ఆఫ్ లేట్ టిఎస్ఎస్ఎన్‌రెడ్డి,ఫైర్ స్టేషన్ సెంటర్, ఏలూరు, ఏలూరు జిల్లా.. భర్త మరణించడం వల్ల ఆర్థిక సహాయం .అరుగుల లాజరస్, పూళ్ళ గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా కుమారునికి వైద్యసహాయం నిమిత్తం. అందుగుల లాజర్,పూళ్ళగ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా కుమారునికి వైద్య సహాయంనిమిత్తం.గుడాల అపర్ణ జ్యోతి, తిరుపతి పురం, అత్తిలి, పశ్చిమగోదావరి జిల్లా. వైద్య సహాయం నిమిత్తం.కోరాడ వీర వెంకట సత్యనారాయణ, పొలసానపల్లి గ్రామం, భీమడోలు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.. వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం

# బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు విద్యాశాఖ అధికారి పి.రామకృష్ణ,ప్రిన్సిపాల్ ఎస్తేర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ఆధునిక సాంకేతిక పరికరాల తో సమూలంగా మార్పులు తెచ్చి, కార్పొరేట్ స్కూలుతో పోటీగా పాఠశాలలను తీర్చిదిద్దారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, వెలగల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, రమణ వైసిపి నాయకులు పాల్గొన్నారు

## 8,09,039 మంది విద్యార్థులకు

# రూ.584 కోట్లు విడుదల

- జగనన్న విద్యాదీవెన
- పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్
- బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ చేసిన సిఎం
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై విమర్శనాస్త్రాలు సంధించిన జగన్







**భీమవరం,మేజర్‌న్యూస్ :** త్రైమాసికానికి 8,09,039 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.584 కోట్లను పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో బటన్ నొక్కి తల్లుల, విద్యార్థుల జాయింట్ ఖాతాలోజమచేసినసీఎం వైయస్.జగన్. ఈసందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీఎంవైయస్. జగన్ మాట్లాడు తూ మీ అందరి చిక్కటి చిరునవ్వులు,చెరగనిప్రేమానురాగాలు మధ్య దేవుడి దయతో మరో మంచి కార్యక్రమాన్ని భీమవరం నుంచి ప్రారంభిస్తున్నాను. ఈ కార్యక్రమానికి ఇక్కడికివచ్చిన ప్రతిఅక్కకూ, చెల్లెమ్మకూ,ప్రతిఅవ్వాతాతలకు, ప్రతిసోదరుడికి,స్నేహితుడికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు. పిల్లలకు అభినందనలు అన్నారు.

**ప్రతి క్వార్టర్‌కూ ఫీజు–తల్లుల ఖాతల్లో జమ :** ఈరోజు పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు సంబంధించిన ఫీజులు డబ్బును ఇవాళ మనందరి ప్రభుత్వం.. ఆ పిల్లల తల్లుల ఖాతాల్లోకి జగనన్న విద్యాదీవెన కింద జమచేస్తున్నాం. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మూడు నెలలకొకసారి... క్వార్టర్ పూర్తయిన వెంటనే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన మొత్తాన్ని తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం.ఇవాళ 8,09,039 మంది పిల్లలకు మంచి చేస్తూ కార్యక్రమంలో బటన్ నొక్కి 7,47,920 మంది తల్లుల ఖాతాల్లోకి జూలై, ఆగష్టు, సెప్టెంబరు త్రైమాసికానికి సంబంధించిన రూ.583 కోట్లను జమ చేస్తున్నాం. ఫైనల్ ఇయర్ విద్యార్థులకుఏమాత్రం ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో దాదాపు...2 లక్షల మంది విద్యార్థులకు చివరి ఇన్ స్టాల్ మెంట్‌గా చెల్లించాల్సిన ఫీజు కూడా ముందుగా వారి తల్లుల ఖాతాల్లో చేశాం.

**నాలుగున్నరేళ్ల ప్రయాణంలో..**ఈ నాలుగున్నర సంవత్సరాల ప్రయాణం గమనించినట్టయితే.. కేవలం ఈ ఒక్క జగనన్న విద్యా దీవెన అనే ఒక్క పథకం ద్వారా 27,61,000 మంది పిల్లలకు వారి పూర్తి ఫీజులు.. పిల్లలు, వారి తల్లిదండ్రులు ఏమాత్రం ఇబ్బంది పడకూడదని.. వారికి ఒక మంచి మేనమామగా వారికి మంచి చేస్తూ... ఇచ్చిన మొత్తం రూ.11,900 కోట్లు చెల్లించామన్నారు. ఇదొక్కటే కాదు జగనన్న వసతి దీవెన.. నాలుగున్నర సంవత్సరాల్లో పిల్లలు చదువులే కాదు, వాళ్ల బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చులకు పిల్లలు ఇబ్బంది పడకూడదని చెప్పి ఆ విషయంలో కూడా పిల్లలకు అండగా, తోడుగా ఉంటూ దీని కోసం మరో రూ.4,275 కోట్లు ఇచ్చాం.పెద్ద చదువులు చదువుతున్న ఈ పిల్లలు ఉన్నతమైన చదువులు చదివాలి.. దానికోసం అప్పులపాలు కాకూడదనే తపన తాపత్రయంతో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలతో ఖర్చు చేసింది రూ.16,176 కోట్లు ఇచ్చామన్నారు. ఈ రోజు వీళ్ల బతుకులు మారాలి. ఈ కుటుంబాల్లోంచి ప్రతి ఒక్కరూ గొప్ప చదువులతో, గొప్ప డిగ్రీలతో బయటకు రావాలి. ఇంజనీరింగ్, కలెక్టర్లు, డాక్టర్లు కావాలని, ఆ కుటుంబాల తలరాతలు మారాలని తపనతో అడుగులు పడ్డాయని వివరించారు.

**- ఉన్నత విద్యలో సైతం మార్పులు -**నాడు నేడుతో బడులను ఒకవైపు రూపురేఖలు మారుస్తూ, మరోవైపున ఉన్నత విద్యపై ధ్యాస పెట్టాం. ఉన్నత విద్యలో కూడా సంస్కరణలు తీసుకొచ్చాం. కరిక్యులమ్‌లో మార్పులు చేశాం. కరిక్యులమ్‌లో పిల్లలు ఏం చదువుతున్నారు, ఎలా ఉందని ఒక ముఖ్యమంత్రి ధ్యాస పెట్టిన పరిస్థితి కేవలం మీ జగన్ మామ పరిపాలనలోనే జరుగుతోంది.

**- గత ప్రభుత్వాలు ఈ ఆలోచనే లేదు–**ఆలోచన చేయండి. ఇలాంటి మార్పుల్లో ఏ ఒక్కటీ చేయడానికి ఏనాడూ గతంలో ఎప్పుడూ ఎవరూ ఆలోచన చేయలేదు. నాకన్నా ముందు గత ప్రభుత్వాన్ని చూశారు. అప్పుడు పరిపాలన చేసిన చంద్రబాబు పాలనను గుర్తు తెచ్చుకోండి. ఇన్ని మార్పులు మీ బిడ్డ, మీ అన్న, మీ తమ్ముడు జగన్ చేయగలుగుతున్నాడు. ఇలాంటి మార్పులు ఏనాడూ గతంలో ఎందుకు జరగలేదు ఆలోచన చేయాలి.మనసు రాని ఒకాయన పరిపాలనను మనం చూశాం. ఆ పెద్ద మనిషి 14 సంవత్సరాలు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశాడు. ప్రజలకు మంచి చేయాలని అధికారాన్ని ఉపయోగించలేదు. కేవలం తన అవినీతి కోసం మాత్రమే అధికారాన్ని ఉపయోగించాడు. వచ్చిన అవినీతి సొమ్ముతో వాటాదారులైన దుష్టచతుష్టయానికి బిస్కెట్లు వేసినట్లు వేశాడు.జన్మభూమి కమిటీలతో మొదలు పెడితే, కొన్ని పత్రికలు, కొన్ని ఛానళ్లు, చంద్రబాబు.. వీళ్లకు తోడు ఒక దత్తపుత్రుడు. వీళ్లందరూ కూడా అధికారంతో ఏం చేశారంటే ప్రజలకు మంచి చేసిన చరిత్ర లేదు. ప్రజలు గుర్తు పెట్టుకొనేటట్టుగా పాలన చేసిన చరిత్రా చేయలేదు. దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడం మాత్రమే జరిగాయి.మీ బిడ్డ ప్రభుత్వంలో ఈ 55 నెలల్లో ఎలా చేయగలిగాడు. ఎందుకు గత ప్రభుత్వం 5 సంవత్సరాల్లో చేయలేదని ఆలోచన చేయాలి. వాళ్లు చేసిన పరిపాలన వల్ల వాళ్లు ప్రజల మనసుల్లో లేరు. వారికి విలువలు లేవు. విశ్వసనీయత అంతకన్నా లేదు. వాళ్ల దృష్టిలో అధికారం అంటే కేవలం ప్రజలకు మంచి చేయడం కోసం కాదు. వాళ్లు బాగుపడటం కోసమే. వాళ్లందరినీ కూడా అడగాలని మీ అందరినీ కోరుతున్నాను.

**- వెన్నుపోటు రాజకీయం గురించి నాలుగు మాటలు–**
అధికారం కోసం ప్రజలకు అబద్ధాలు చెబుతూ, మోసాలు చేస్తూ, వెన్నుపోట్లు పొడిచే వీరి రాజకీయం ఎలా ఉందో నాలుగు మాటల్లో చెబుతాను. దుష్ట చతుష్టయానికి చెందిన ఈ ముఠాలో ఇదే భీమవరంలో ప్రజలు తిరస్కరించిన దత్తపుత్రుడితో మొదలుపెడతాను. వీరి చేసిన రాజకీయాలు ఎలా ఉన్నాయో చెబుతాను.ఈ దత్తపుత్రుడు పక్క రాష్ట్రంలో ఉంటాడు. నాన్‌లోకల్ ఈయన. పక్కరాష్ట్రం ఈయనది శాశ్వత నివాసం. అడ్రస్ మన రాష్ట్రంలో ఉండదు. నాన్ లోకల్. పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం ఉంటూ పక్కవాడు సీఎం కావాలని పార్టీ పెట్టిన వాడు దేశ చరిత్రలో ఈయన తప్ప ఎవరూ ఉండడు.ఈ మనిషి బాబు ముఖ్యమంత్రి అయితే చాలు అవే నాకు వందల కోట్లు అని, బాబు కోసమే తన జీవితం అని, అందుకు అంగీకరించని వారిని తన పార్టీలో కూడా ఉండకూడదు అని, ఈ విషయంలో వేరే అభిప్రాయం కూడా ఉండదని చెబుతాడు.తన పార్టీ నుంచి వెళ్లిపోవచ్చని తన సభల్లో ఉపన్యాసాలు ఇచ్చే వాడిని ఈయనను తప్ప బహుశా ఎవరినీ చూసి ఉండం.

**- ప్యాకేజీ కోసం త్యాగాల రాయుడు–**ఈ దత్తపుత్రుడికి బాబు పొత్తులో ఎన్ని సీట్లు ఇచ్చినా ఓకే, ఏ సీటూ ఇవ్వకపోయినా ఓకే. చిత్తం ప్రభూ అనే త్యాగాల త్యాగరాజును మాత్రం ఈ దత్తపుత్రుడిలో మాత్రమే చూస్తాం. ఎవరైనా ప్రజల కోసం త్యాగాలు చేసేవాడిని చూశాం కానీ, ఏకంగా ప్యాకేజీల కోసం త్యాగాలు చేసే వారిని ఎప్పుడూ చూసి ఉండం. ప్యాకేజీల కోసం తన వారిని త్యాగం చేసే ఈ త్యాగాల త్యాగరాజునే చూస్తున్నాం. మరో విచిత్రం కూడా చెప్పాలంటే... రియల్ లైఫ్ లో ఈ పెద్దమనిషి ఏ భార్యతోనూ ముచ్చటగా మూడు నాలుగు సంవత్సరాలైనా కాపురం చేసి ఉండడు ఈ మ్యారేజీ స్టార్. ఆడవాళ్లను కేవలం ఆట వస్తువులుగా మాత్రమే చూస్తూ పెళ్లి అనే పవిత్ర వ్యవస్థను, సంప్రదాయాన్ని మంట గలుపుతూ నాలుగేళ్లకోసారి పెళ్లి చేసుకోవడం, విడాకులు ఇచ్చేయడం, మళ్లీ పెళ్లి చేసుకోవడం, మళ్లీ విడాకులిచ్చేయడం. ఏకంగా కార్లను మార్చినట్లుగా భార్యలను మారుస్తున్న ఈ పెద్దమనిషి ఇప్పటికే ముగ్గురు భార్యలు అయిపోయారు అంటే ఆలోచన చేయమని అడుగుతున్నాను. నాకూ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మనకు చెల్లెళ్లు ఉన్నారు. మన ఇళ్లలో ఆడబిడ్డలు ఉన్నారు. మనమంతా ఆలోచన చేయాలి. ఇలాంటి వారు నాయకులు, ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు అయితే, ఇలాంటి వారిని ఇన్‌స్పిరేషన్ గా తీసుకొని ఇదే మాదిరిగా ప్రతి ఒక్కడూ చేయడం మొదలు పెడితే మన ఆడ బిడ్డల పరిస్థితి ఏమిటి? మన చెల్లెళ్ల పరిస్థితి ఏమిటి? ఇలాంటి పరిస్థితిని, ఇలాంటి కార్యక్రమాలు చేసే వారిని సమాజంలో, రాజకీయాల్లో ఇలాంటి వారికి కనీసం ఓటు వేయడం కూడా ధర్మమేనా?

**- బాబుని సమర్ధించేవారు ఆలోచన చేయండి–**దేవుడి దయతో, మీ అందరి చల్లని దీవెనలతో నిజాయితీగా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, పరిపాలన సంస్కరణల మీదగానీ విప్లవాత్మక అడుగులు పడుతున్నాయి. ఇవన్నీ కూడా చేయని బాబును సమర్థించే వారికి.. ఇది ఆలోచన చేయమని అడుగుతున్నా. ఇది చాలా చాలా ఇంపార్టెంట్. ఇవన్నీ చూస్తే ఎంత కడుపు మండుతుంది. ఎన్ని జలసిల్ మాత్రలు ఇస్తే కడుపుమంట తగ్గుతుంది. అందుకే వారు బాబు అనే చిన్న గీతను పెద్దది చేయలేరు కాబట్టి మనం చేసిన సంక్షేమం, అభివృద్ధి అనే పెద్ద గీతను చెరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకే ఈ దిక్కుమాలిన రాతలు. దిక్కుమాలిన కథనాలు. ఉద్యోగులను సైతం రెచ్చగొట్టే కార్యక్రమాలు. రకరకాల వ్యక్తుల రంగప్రవేశాలు, కుట్రలు, కుతంత్రాలు అన్నీ జరుగుతున్నాయి.ఈరోజు తోడేళ్లు అందరూ ఏకమై మీ బిడ్డమీద యుద్ధం చేస్తున్నారు. ఈ రోజు చంద్రబాబుకు కానీ, దత్తపుత్రుడికి కానీ ఒంటరిగా పోటీ చేసే సత్తా వీళ్లద్దరిలో ఎవరికీ లేదు. కారణం ప్రజలకు మంచి చేసే చరిత్ర లేదు కాబట్టి.. అన్నిచోట్లా పోటీ చేసే సత్తా లేదు. అందుకే వీళ్లందరూ వంచనను మోసాన్నే నమ్ముకుంటున్నారు. అమలు చేసిన మంచి స్కీంలేవీ లేవు కాబట్టి... ఏకంగా రంగురంగుల వలలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారు. కొత్తగా మరిన్ని వాగ్దానాలతో వస్తున్నాడు. ఆరు గ్యారెంటీలన్నాడు. జగన్ ను ఢీకొట్టలేమని డిసైడ్ చేసుకొని ఉమ్మడి మేనిఫెస్టో అని ప్రజల్ని మోసం చేయాలని బయల్దేరారు. ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారు కొనిస్తారట. ఆలోచించాలని సిఎం జగన్ ప్రజలను కోరారు.

# సీఎం జగన్ ప్రశంసలు అందుకున్న స్వర్ణాంధ్ర విద్యార్థిని ఏంజెల్




**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల విద్యార్థిని పాలపర్తి ప్రిన్స్ ఏంజెల్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రశంసలు అందుకున్నది. శుక్రవారం భీమవరంలో జరిగిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కిప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 8.09 లక్షల మందికి 584 కోట్ల నిధులనుఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో స్వర్ణాంధ్ర విద్యాసంస్థల విద్యార్థిని పాలపర్తి ప్రిన్స్ ఏంజెల్‌ను మాట్లాడవలసిందిగా వేదిక పైకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్,మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ సభలో విద్యా దీవెన, వసతి దీవెన వల్ల విద్యార్థులకు కలుగుతున్న లాభాలను ఏంజెల్ వివరించటంతో ముఖ్యమంత్రిఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతున్నంత సేపు ముఖ్యమంత్రి కన్ను ఆర్పకుండా విద్యార్థిని వైపు చూస్తూ ఉబ్బి తబ్బిబ్బయ్యారు. ఏంజెల్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పథకం లేకపోతే నాలాంటి పేద విద్యార్థులు ఇంజనీరింగ్ చదవాలనే కల కలగానే మిగిలిపోయేదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకం ద్వారాఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు లక్ష్యాలను చేరుకుంటున్నార న్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువత ఉన్నత విద్య అభ్యసిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని,అటువంటి వాటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాసటగా నిలుస్తున్నారని ఏంజెల్ అన్నారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ముఖ్యమంత్రి ముఖంలో చిరునవ్వు కనిపించింది. ప్రసంగం ముగించిన అనంతరం ఆమెను దగ్గరకు పిలిచి అభినందించారు. మీలాంటి వారికి ఎంతో భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.ఏంజెల్ ప్రసంగాన్ని వేదికపై ఉన్న అధికారులు, మంత్రులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు ఆసక్తిగా తిలకించారు. ఆమె మాట్లాడి వేదిక దిగుతూ ఉండగా పలువురు వీఐపీలు కరచాలనం చేశారు. ముఖ్యమంత్రి పాల్గొన్న ఈ సభలో స్వర్ణాంధ్ర విద్యార్థిని ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

# ఆదర్శనగర్లో బాబు సూరిటి భవిష్యత్తు గ్యారంటీ



**నర్సాపురం, మేజర్ న్యూస్** పట్టణంలోని ఆదర్శనగర్ 38వ బూత్ లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వత చంద్రబాబు నాయుదు ప్రవేశ పెట్టబోయే మేనిఫెస్టో ప్రాకారం బాబు షురిటి భవిష్యతుకు గ్యారింట్రీలోని పథకాలను ఇంటింటికీ తిరుగుతు కరపత్రాలు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,క్లస్టర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు మండలాధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు,మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు,జనసేన జిల్లా కార్యదర్శి గంట కృష్ణ,యూనిట్ ఇంచార్జి మాఊరి ఆనంద్,38వ భూత్ కన్వీనర్ పరువు బుజ్జి బాబు ,బందారు ప్రసాద్,39వ బూత్ కన్వీనర్ పట్టా మోహన్,నక్కిన హరి దినేష్, పాల్గొన్నారు.

# జనసేనలో చేరికలు



**నర్సాపురం రూరల్,మేజర్న్యూస్** :జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై మండలంలోనిమల్లవరం లంక గ్రామానికి చెందిన బూసి సునీల్ కుమార్, గొట్టుముక్కల భాస్కర్(సన్నీ) కొయ్యా రవి వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. శుక్రవారం జరిగినఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వాతాడి కనకరాజు, దేసినీడి గంగాధర్, కుసుమ విజయ్ కిరణ్, నల్లి రాజేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల...

**విద్యార్థుల, తల్లుల జాయింట్ ఖాతాల్లో రూ.22.45 కోట్లు జమ .. 29,111 మంది విద్యార్థులకు లబ్ధి...**



**ఏలూరు, మేజర్న్యూస్:** ఏలూరు జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై– సెప్టెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి 29,111 మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లులు, విద్యార్థుల జాయింట్ బ్యాంక్ ఖాతాలకు రూ.22.45 కోట్లు నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోనిర్వహించిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో కంప్యూటర్ బటన్ నొక్కినేరుగా తల్లులు, విద్యార్థుల, జాయింట్ ఖాతాల్లో డబ్బులు జమచేయగా ఈ కార్యక్రమంలో స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి.నాగరాణి, పలువురు విద్యార్ధినీ, విద్యార్థులుపాల్గొన్నారు.ఈసందర్భంగావిద్యార్థులకు నమూనా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం కింద అర్హులైన పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్నా సమున్నత లక్ష్యంతో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏత్రైమాసానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లులు, విద్యార్థుల ఉమ్మడి ఖాతాల్లో నేరుగా జమ చేస్తోందన్నారు.

**ఏలూరు జిల్లాలో 29,111 మంది విద్యార్థులకు లబ్ధి..** ఏలూరు జిల్లాలో 9,022 ఎస్సీ విద్యార్థులకు గాను రూ.6.64 కోట్లు, ఎస్.టి విద్యార్థులు 1309 మందికి రూ. 66 లక్షలు, బి.సి విద్యార్థులు 12,032 మందికి రూ.9.33 కోట్లు, ఇ.బి.సి విద్యార్థులు 2,268 మందికి రూ.2.21 కోట్లు, ముస్లిం మైనారిటీ విద్యార్థులు 694 మందికి రూ. 57 లక్షలు, కాపు విద్యార్థులు 3,436 మందికి రూ. 2.75 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు 350 మందికి రూ. 28 లక్షలు, వెరశి మొత్తం 29,111 మంది విద్యార్థులు, 26, 663 మంది తల్లులకు చెందిన ఉమ్మడి బ్యాంకు ఖాతాల్లో రూ. 22.45 కోట్లు ప్రభుత్వం జమచేసిందన్నారు.

ఏలూరు నియోజక వర్గంలో 2,388 మంది విద్యార్థులకు రూ.2.07 కోట్లు,చింతలపూడి నియోజక వర్గంలో 4,803 మంది విద్యార్థులకు రూ.3.69కోట్లు,దెందులూరు నియోజక వర్గంలో 4,896 మంది విద్యార్థులకు రూ.4.02కోట్లు,కైకలూరు నియోజక వర్గంలో 3,396 మంది విద్యార్థులకు రూ.2.57 కోట్లు,నూజివీడు నియోజక వర్గంలో 5,069 మంది విద్యార్థులకు రూ.3.98 కోట్లు పోలవరం నియోజక వర్గంలో 3,958మందివిద్యార్థులకు2.64 కోట్లు,ఉంగుటూరు నియోజక వర్గంలో 3,506 మంది విద్యార్థులకు రూ.2.67 కోట్లు,గోపాలపురం నియోజక వర్గంలోనీ ద్వారక తిరుమల మండలంలో 1095 మంది విద్యార్థులకు రూ.89 లక్షలు జమ అయ్యాయి.

# అరెస్టులపై అంగన్వాడీల కన్నెర్ర



**పెనుగొండ,మేజర్న్యూస్:**అంగన్వాడీల సమ్మె ప్రారంభమై 18వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.శుక్రవారం ముఖ్యమంత్రి జగన్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వచ్చే సందర్భంలో ముందు రోజు రాత్రి వామపక్షాలు,ప్రజా సంఘాలనాయకులను పోలీసులు గృహనిర్బంధంచేయడంపై అంగన్వాడీలు కోపోద్రిక్తులయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీల లీడర్ కే.తులసి మాట్లాడుతూ పెనుగొండ మండలంలో ముందస్తుగా సిఐటియు నాయకుడు ఎస్. వెంకటేశ్వరరావు, అంగన్వాడి లీడర్ కే. తులసి, ఆశా వర్కర్ లీడర్ కంకిపాటి లక్ష్మీ కుమారిలకు నోటీసులు ఇచ్చారని, భీమవరంలో జరిగే అంగన్వాడీల సమ్మె కార్యక్రమానికి వెళ్లకూడదని నోటీసులు ఇచ్చారని తెలిపారు. జిల్లాలో జగన్ అరెస్టు చేయించిన నాయకులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు బస్టాండ్ సెంటర్లో కెనాల్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మాదాసు నాగేశ్వరరావు, అంగన్వాడిలు పిడి పరమేశ్వరి,నీలవేణి ఉషశ్రీ,భవాని,నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు ఉల్లంపర్రు నుండి వాడపల్లి పాదయాత్ర



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఉల్లంపర్రు నుండి వాడపల్లి పాద యాత్ర మద్దాల వాసు స్వీయ పర్యవేక్షణలో జరుగుతున్న 12వ పాదయాత్ర ను ఉల్లంపర్రు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం దగ్గర నుండి వాడపల్లి పాదయాత్ర శుక్రవారం నాలుగు గంటలకు ఎస్ పి ఎస్ టి పి రమణ గురుస్వామి అయ్యప్ప స్వామి దేవస్థానం వ్యవస్థాపకులు బాబులు గురుస్వామి చేతుల మీదగా ప్రారంభమైనది ఈ పాదయాత్రలో సుమారు 200 మందికి పైగా భక్తులు పాల్గొంటున్నారని వీరికి మార్గమధ్యంలో అలసట రాకుండా నిమ్మరసం, మజ్జిగ రాగి జావా వంటివి అందజేస్తారని ఈ పాదయాత్ర సాయంత్రం పెనుగొండ గ్రామంలో భష చేసి మరల రేపు ఉదయం పెనుగొండ నుండి మొదలవుతుందని శనివారం సాయంత్రం ఆరు గంటలకు వాడపల్లి చేరుకుంటాము అని మద్దాల వాసు , తెలియజేశారు హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ పాదయాత్రలో శ్రీ ఉల్లంపర్రు లలితా పారాయణ సేవ కమిటీబృందము,ఆలయకమిటీ సభ్యులురావాడ సతీష్,పోతబత్తుల సత్యనారాయణ,గుల్లిపల్లి అచ్యుత రావు , అల్లు శ్రీను, కాటంరెడ్డి దొరబాబు ,కటారి నాగేంద్రర , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆడుదాం..ఆంధ్ర పోటీలలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానం

**954 మ్యాచ్లతో రికార్డు: జెసి లావణ్యవేణి**



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** ఆడుదాం..ఆంధ్ర క్రీడా పోటీల కార్యక్రమంలో 29డిసెంబర్ నాటికి జిల్లాలో 954 మ్యాచ్ లు నిర్వహించి, రాష్ట్రంలో ఏలూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. శుక్రవారం ఆగిరిపల్లి పొన్నం కళ్యాణమండపం లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం నిర్వహణ మరియు ఆగిరిపల్లిలో నిర్వహిస్తున్న ఆడుదాం..ఆంధ్ర క్రీడా పోటీలను సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్తో కలిసి జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించిన ఆడుదాం..ఆంధ్ర క్రీడా ఆటలలో 333 గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో 954 ఆటలు నిర్వహించి, ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం..ఆంధ్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో నిర్వహించడం అభినందనీయ మని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, దు ఎస్ వో ,మండల ప్రత్యేక అధికారి అర్.ఎస్ ఎస్.రాజు, తహసిల్దార్ ఎం. ఉదయ్ భాస్కరరావు,ఎంపిడిఓ శంకరావు, ఎంపీపీ గోళ్ళ అనూష ఇస్సాకు, జెడ్పిసి పిన్ని బోయిన వీరబాబు,మండల విద్యాశాఖాధికారులు, మండల వివిధశాఖల అధికారులు, ఉపాధ్యాయులు,క్రీడాకారులు, విద్యార్థినీ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలే సన్మార్గాలు...

**ఎమ్మెల్యే నిమ్మల ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**
**ఆకట్టుకున్న క్రీస్తు గీతాలు**





**పాలకొల్లు,మేజర్న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు, సందేశాలు ఆచరిస్తే సన్మార్గంలో పయనించేందుకు దోహదపడతాయని ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శుక్రవారం రాత్రి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పాలకొల్లు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీస్తు సోదరి సోదరులు పాల్గొన్నారు.ముందుగా ఏసుక్రీస్తు రాకడను ఆహ్వానిస్తూ క్యాండిల్సర్వీసు కార్యక్రమం జరిపారు. కేక్ కోసి అందరికీ పంచారు. ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ దెరిస్సా స్ఫూర్తితో తన తండ్రి పేరిట 15 సంవత్సరాల నాడు స్థాపించిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను జరపడం నాజీవితంలోఎంతో సంతృప్తినిస్తుందన్నారు. క్రీస్తు క్రిస్టియానిటీ ఓ కులానికో మతానికి చెందింది కాదని భూమి మీద పుట్టిన ప్రతి మనిషి ఏ విధంగా జీవించాలో తెలియజేస్తుందన్నారు. క్రీస్తు బోధనల వల్ల ప్రేమ, కరుణ, సేవా గుణం, నిస్వార్థం, వంటివి అలవర్చుకుంటే సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా మెలగ వచ్చుననిఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరపడం అభినందనీయం అంటూ ఎమ్మెల్యే రామానాయుడు ను ప్రశంసించారు. వేదికపై సఖినేటిపల్లి యు వై పి ఎఫ్ జనరల్ సెక్రెటరీగంటా సంజీవరావు,పాలకొల్లు పట్టణ ఫారిస్ పాస్టర్ పి నవీన్ రత్నకుమార్, పాలకొల్లు పట్టణ,రూరల్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పుచ్చకాయల ఏసు పాదం, యలమంచిలి పోడూరు మండలాల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బళ్ల విలియం గౌ ం డార్స్, జి ఎస్ కుమార్, విప్పర్తి విజయరత్నం, సరమండ ఎబినేజర్, బిషఫ్ ఎం అమీన్ రాజు, సెయింట్, పాల్, దానియేల్, రాపాక రత్నం రాజు తదితరులు సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల చర్చి పాస్టర్లను ఎమ్మెల్యే రామానాయుడు శాలువా కప్పి సత్కరించి నూతన దుస్తులను, బ్యాగులను అందజేశారు. ఆకట్టుకున్న గీతాలు.. వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు గీతాల అలాపన కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ కి చెందిన గాయకులు షారోన్ సిస్టర్స్, గరికి ఫిలిఫ్ ఆలపించిన గీతాలు, జెకె క్రీస్టాఫర్ చే సంగీతం అలరించాయి. చింత లేదిక క్రీస్తు పుట్టెను... రక్షకుండు దయించి నాడట.. కీర్తనలు ఉత్తేజాన్నిచ్చాయి. పాలకొల్లు సెంటిమెంట్ విద్యార్థులచే నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

## 24 గంటలు పనిచేయడానికి పి.హెచ్.సి సిద్ధం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఏవో మురళి కృష్ణ**



**మండవల్లి,మేజర్ న్యూస్:** వారం రోజుల్లో మండవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆసుపత్రిగా కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ (ఏలూరు) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి.మురళీకృష్ణ శుక్రవారం తెలియపరచినట్లు భాస్కరరావు తెలిపారు.


మండవల్లి పీహెచ్సీకి ఇద్దరు డాక్టర్లు,ముగ్గురు స్టాఫ్ నర్సులు,తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ కేవలం నైట్ వాచ్మెన్ లేక 12 గంటలుమాత్రమే పనిచేస్తుందని 24 గంటలు కొనసాగించి వైద్య సేవలు అందించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్.భాస్కరరావు,మండలశాఖ అధ్యక్షుడు టి. అప్పారావు తదితరులు ఈనెల 11వ తేదీ మండవల్లి లో స్పందనలో ఇచ్చిన వినతి పత్రంపై వారు స్పందించి 15 రోజుల లోపు 24 గంటల ఆసుపత్రిగా కొనసాగిస్తామని సమాధానం ఇవ్వడం జరిగింది.15 రోజులు గడుస్తున్న సందర్భంగా ఫోన్ చేసి ఏవో ని వివరణ కోరగా మండవల్లి మండలం గతంలో కృష్ణాజిల్లాలో ఉన్నందున కృష్ణా జిల్లా,ఏలూరు జిల్లా డిఎంహెచ్ఓల దృష్టికి తీసుకువెళ్లి సంప్రదించటం జరిగిందని,వారు సానుకూలంగా స్పందించి 24 గంటలు ఆసుపత్రిగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. వారం రోజుల్లో పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఫోన్లో సమాధానం ఇచ్చారని భాస్కరరావు వివరించారు. స్పందనలో అర్జీ ఇవ్వటమే కాకుండా, సమాజం పట్ల బాధ్యతగా పరిష్కారం దిశగా పలుమార్లు మాకు గుర్తు చేయటంపై మురళీకృష్ణ అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించడం మా బాధ్యత కూడా అని ఏవో పేర్కొన్నారు అని తెలిపారు.

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన నూజివీడు డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ స్టేషన్లను శుక్రవారం నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ సందర్శించి, పలు సూచనలు, ముందస్తు జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ సీఐ బాల సురేష్, ఆగిరిపల్లి ఎస్సై నంబూరు చంటిబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో త్వరితగతిన సత్వర న్యాయం అందించడంలో సమస్యపై కూలంకుషంగా చర్చించి పరిష్కరించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో చార్జిషీట్ ను త్వరితగతిన ముగించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. ఛార్జీషీట్ ను జాప్యం లేకుండా నిర్దేశిత సమయంలో దాఖలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అప్పుడే బాధితులకు సత్వరం న్యాయం చేకూరుతుందని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ఆశయం నెరవేరుతుందన్నారు. కేసుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, విచారణ, తదితర అంశాలలో ఎక్కడైనా జాప్యం జరిగితే వేంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో గత జూన్ నుండి ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 59 కేసులు నమోదయ్యాయని, వీటిలో హత్యకు సంబంధించి 2, రేప్కు సంబంధించి 4, ఇతర కేసులు 59 నమోదయ్యాయన్నారు. , వీటిలో 56 కేసులకు సంబంధించి బాధితులకు ఎఫ్.ఐ.ఆర్. స్థాయిలో 42 లక్షల 87వేల 500 రూపాయలు, చార్జిషీట్ స్థాయిలో 18 మంది బాధితులకు 19 లక్షల 25 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో సివిల్ రైట్స్ డేని నిర్వహించాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చి కేసులకు సంబంధించి త్వరితగతిన ఛార్జ్ షీట్ దాఖలు చేస్తున్నామని,కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పోలవరం నిర్వాసితుల కాలనీలలో స్మశాన వాటికలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలోని పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు, గిరిజన వసతి గృహాలలో సిసి టీవీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా, నిర్వాసితుల కాలనీలలో స్మశాన వాటికలు ఏర్పాటుకు ప్రభుత్వ భూమి లేదా భూసేకరణకు చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలోని వసతి గృహాలలో సిసి టీవీలు, పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, డిఆర్ఓ ఏ.వి.ఎన్.ఎస్. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్ ప్రకాష్, జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాధ్ శ్రీనివాస్, డిఆర్డిఏ పీడీ విజయరాజు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య, ఏలూరు ఇంచార్జి ఆర్డీఓ దేవకీదేవి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వరప్రసాద్, ఉప రవాణా కమీషనర్ శాంతి కుమారి, డిఎస్పీలు, కమిటీ సభ్యులు జి.మోహనరావు, బాణావతు రాజు, మట్టా రాజు, తోకల రాజేష్ బాబు, ప్రభృతులు, పాల్గొన్నారు.


## సుబ్రహ్మణ్యం స్వామి గ్రామోత్సవం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గ్రామంలోని పుట్ట సెంటర్ వద్ద షష్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం ముందుగా వివిధ సుగంధ భరిత పుష్పమాలికలతో అలంకారులు చేసిన ప్రత్యేక వాహనంపై స్వామివారిని ఉంచి డీజే డప్పులతో గ్రామ పురవీధులలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో హారతులు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## స్వర్ణాంధ్ర అధ్యాపకునకు పీహెచ్డి ...

**అభినందించిన యాజమాన్యం**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్** :మండలం లోని సీతారాంపురం లోగల స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో అసోసియేట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న వలవల మధుకి డాక్టరేట్ అవార్డు శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ బోపాల్ వారిచే ప్రధానం చేయబడినది. ఆప్టిమల్ లొకేషన్ రేటింగ్ ఆఫ్ డిజి విత్ ఇంప్రూవ్డ్ బయోజియోగ్రఫీ అను అంశంపై పరిశోధన గావించినందుకు కాను ఈ అవార్డులభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తెలియజేసినారు.


అవార్డు గ్రహీత డాక్టర్ వలవల మధును శుక్రవారం కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ, ట్రెజరర్ కేవీ స్వామి, పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి, మేనేజ్మెంట్ మెంబర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందించారు.

## సీఎం జగన్తో ఏపీ ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న భేటీ



**భీమవరం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఉన్న సంచార జాతులకు సంబంధించిన పలు అంశాలపై వివరించి నట్లు తెలిపారు.ఆయన సంచార జాతుల సమస్యలపై సానుకూలంగా స్పందించారని,అందుకు సీఎంజగన్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వీరన్న తెలిపారు.

# కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన



**నరసాపురం,మేజర్న్యూస్** :సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె 19వ రోజుకు చేరింది.దీనిలో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో శుక్రవారంనిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమవరం పర్యటనలో భాగంగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను, సిఐటియు నాయకులను భీమవరంలో అరెస్టు చేయటాన్ని సిఐటియు నాయకులు ఖండించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతృత్వం నశించాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె బాట పట్టి రోడ్ల పైకి వచ్చి 18 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. అంగన్వాడి మహిళల పట్ల వివక్షత చిన్న చూపు నిర్లక్ష్య ధోరణి ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు.లక్షలాదిమంది చిన్నారులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు విపత్కర పరిస్థితిలో ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కార మార్గం తప్ప మరొక మార్గం లేదని ప్రభుత్వానికి వితవు పలికారు. తక్షణం కోర్కెలను ప్రభుత్వం అంగీకరించి సమ్మె విరమింపచేయాలన్నారు.లేనిపక్షంలో ఎన్నిరోజులైనా సమ్మెముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు జి శ్రీలక్ష్మి, ఏ నీలిమ,జి రాజేశ్వరి,జి విజయలక్ష్మి, జి వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.